

2లో

## అనుమానం పెనుభూతమై మరో నిండు ప్రాణం బలి..!

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 02 మంగళవారం సంపుటి : 29 సంచిక : 203

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



### - సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అగ్నిన్యూస్,మర్రిపూడి(సెప్టెంబర్1): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం జిల్లా లోని మర్రిపూడి మండలం పొన్నూరులో ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ పింఛన్లు తొలగిస్తు న్నారంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.అర్హులైన ఏ ఒక్కరి పింఛనూ ప్రభుత్వం తొలగించడం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన అందరికీ రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీనే రాష్ట్రంలో 63 లక్షల మందికి రూ.27,29.66 కోట్లు విలువైన పింఛన్లు ఇస్తున్నామని చెప్పారు.అన్నదాత సుఖీభవ,దీపం, స్త్రీ శక్తి పథకాలు అమలు చేస్తున్నామని, ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నదని పునరుద్ఘాటించారు. చంద్రబాబు నాయుడు తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికీ సరిగ్గా 30 ఏళ్లు పూర్తయిందని, ఇది చారిత్రాత్మక రోజు అని మంత్రి వ్యాఖ్యానించారు. 30 ఏళ్లలో ఎన్నో పాలనా సంస్కరణలు తెచ్చి పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి చంద్రబాబు కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ 30 ఏళ్లలో చంద్రబాబు నాయుడు వేసిన ప్రతి అడుగు, తీసుకున్న ప్రతి నిర్ణయం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమేనని మంత్రి తెలిపారు. అమరావతి, పోలవరం నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి నాంది పలికి పేద రైతు బిడ్డల్ని విదేశాలకు పంపిన ఘనత చంద్రబాబు నాయుడుదే.నాటి జన్మభూమి కార్యక్రమం నుంచి నేటి పి4 వరకు చంద్రబాబు నాయుడు ఏ కార్యక్రమం తెచ్చినా పేద ప్రజల అభ్యున్నతికి కోసమే. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. చంద్రబాబు లాంటి విజనరీ నాయకుడు దొరకడం తెలుగు ప్రజల అదృష్టము అని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. 2లో




## గిద్దలూరులో త్రాగునీటి సమస్య పరిష్కారం చేస్తా

### - 4 డీప్ బోర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 1): పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తొలి అడుగు వేసింది. రూ. 70 లక్షలతో త్రాగునీటి సమస్య పరిష్కారానికి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి 4 నూతన మంచినీటి బోర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను అన్నింటిని ఒక్కొక్కటిగా 2లో

## చెత్తని తొలగించండి మహాప్రభు...!



- డంపింగ్ యార్డ్ లా మారిన మండల ప్రజా పరిషత్ కార్యాలయం

అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్1): మండల పరిషత్ కార్యాలయంలో కొన్ని నెలల తరబడి చెత్త కూరుకుపోయింది.మున్సిపాలిటీ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కార్యాలయంలో పని చేసే సిబ్బంది దోమల బెడదతో బెంబేలు ఎత్తిపోతున్నారు. డెంగ్యూ మలేరియా రోగాలు వస్తాయేమో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆ కార్యాలయంలో డివిజనల్ స్థాయి అధికారి కూడా అక్కడే ఉంటాడు కార్యాలయానికి వెళ్లాలంటే ప్రజలు దోమల బెడదకు భయపడుతున్నారు. మున్సిపల్ సిబ్బంది ఆచెత్తను తొలగిస్తారా లేదా వేచి చూడాలి మరి.

## అనుమానం పెనుభూతమై మరో నిండు ప్రాణం బలి..!

మొదటి పేజీ తరువాయి ...

అగ్ని న్యూస్, కంభం (సెప్టెంబర్ 1): అనుమానం పెనుభూతం కావడం తో నిండు ప్రాణం బలి కావడం బేస్తవారపేట మండలం లో జరిగింది. సీఐ మల్లికార్జున్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.బేస్తవారిపేట మండలం పీవీ పురం గ్రామానికి చెందిన పగ్గాల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన భార్య రామలక్ష్మి తో వివాహమైన దగ్గర నుండి పలు సందర్భాలలో అనుమానంతో వేధించేవాడు. ఈ క్రమంలో పొలంలోకి తీసుకుని వెళ్లి గొడ్డలితో తల,మెడ మీద నరికి హత్య చేసి అక్కడ నుండి తప్పించుకోవడం జరిగింది. ఈ క్రమంలో వివరాలు అందుకున్న సిఐ మల్లికార్జున ,స్థానిక ఎస్సై రవీందర్ రెడ్డి చాకచక్యంతో నిందితుడు వెంకటేశ్వర్లు అదుపులోనికి తీసుకొని హత్యకు ఉపయోగించిన గొడ్డలి ద్విచక్ర వాహనం, రక్తపు చొక్కా స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్ కు తరలించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

మొదటి పేజీ తరువాయి ...

అన్ని విధాలుగా పన్నూరు అభివృద్ధి

పన్నూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలోని బిసి, ఎస్సి కాలనీ ప్రజలు దూరంగా ఉన్న కులాయి నుంచి మంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని మంత్రి దృష్టికి తీసుకురాగా, తాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణమే ఆయా కాలనీలలో నాలుగు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామంలో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నారాయణ, ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో జగదీష్ , తహసీల్దార్ జనార్ధన్, ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


## గిద్దలూరులో త్రాగునీటి సమస్య పరిష్కారం చేస్తా

మొదటి పేజీ తరువాయి ...

నెరవేర్చుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య పరిష్కారానికి మొత్తం 16 బోర్లు, రెండు పైప్ లైన్లు వేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పట్టణంలో ప్రతి సమస్యను పరిష్కారం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు, ఏఈ లు రవీంద్రా, ఖోర్షియా, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, పట్టణ నాయకులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## వైయస్సార్ వర్ధంతి కార్యక్రమంలో భాగస్వాములు అవండి




### - వైకాపా పట్టణ అధ్యక్షులు సలీం

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 1):దివంగత నేత డా.వై ఎస్ రాజశేఖర రెడ్డీ 16వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం గడియార స్తంభం వద్ద గల వై ఎస్ ఆర్ విగ్రహానికి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం నివాళులు అర్పించే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ సలీం కోరారు.అనంతరం తూర్పు వీధి లోని జువ్వి చెట్టు వద్ద గల వై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, పార్టీ నాయకులు, వైయస్సార్ అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సలీం కోరారు.

## గిద్దలూరు మహిళ కు అరుదైన గౌరవం



### - తెలుగు తేజం పురస్కారం అందుకున్న మన తెలుగింటి ఆడపడుచు షేక్ షకీలా

అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 1): ఐ ఎస్ ఓ గుర్తింపు పొంది సాహిత్యం లో 36 ప్రపంచ రికార్డులు సాధించిన జాతీయ సాహిత్య, సంస్కృతిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక వారు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినం సందర్భంగా తెలుగు భాష, తెలుగు వైభవం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు తనదైన శైలిలో కవితలు, రచనలు రాస్తూ భాషాభివృద్ధి కి కృషిచేసి ఎన్నో పురస్కారాలు అందుకున్న రైల్వే డిపార్ట్మెంట్ లో కమర్షియల్ క్లర్క్ గా వృత్తిని చేపట్టిన షేక్ షకీలా కు ఈ అరుదైన ఆత్మీయ సన్మానం తెలుగు తేజం పురస్కారం అందజేశారు.తన18 సంవత్సరాల వయసులో ప్రయివేట్ టీచర్ గా పనిచేస్తూ మొదలెట్టిన కవితా లోకం ఇన్ని సంవత్సరాలకు శ్రీశ్రీకళావేదికద్వారా ప్రపంచానికి తెలియజేసినందుకు చాలసంతోషంగా ఉందని ఆనందించారు.వీరు ఈ అవార్డును పల్నాడు జిల్లా నరసరావు పేట భువనచంద్ర టౌన్ హాల్ లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో షేక్ షకీలా కు పూలమాల, శాలువా, మెమంటో, సర్టిఫికెట్ తో సన్మానించారు. ఈ అవార్డును తనకు శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మెన్ డాక్టర్‌కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు, ప్రధాన అధ్యాపకురాలు ఈశ్వరి నాగభూషణం, ప్రధాన కార్యదర్శి పార్ధసారధి, స్థానిక ఎమ్మెల్యే చదలవడా అరవింద్ బాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శాంతి బాయ్ అందజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్1): పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని పట్టణంలోని ఎస్ బి ఐ బజారులో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణి చేశారు. కూటమి ప్రభుత్వం,చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్ టి ఆర్ భరోసా పింఛన్లను సచివాలయ ఉద్యోగుల ద్వారా ఉదయం 7 గంటల నుండే పంపిణి చేశామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ దారులకు 4వేలు,వికలాంగులకు రూ.6 వేలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఘనంగా స్త్రీ శక్తి విజయోత్సవ కార్యక్రమం



### – పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 1): పట్టణంలో స్త్రీ శక్తి విజయోత్సవ కార్యక్రమం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి బంగ్లా నుండి పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మహిళలను ఉద్దేశించి ఎరిక్షన్ బాబు ప్రసంగించారు. మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వేసిన ఘనత కూటమి ప్రభుత్వం దే అని పేర్కొన్నారు. ఆర్ టి సి బస్సు ఎక్కి మహిళలతో మాట్లాడారు. ఉచిత బస్సు టికెట్టు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, భారీగా మహిళలు పాల్గొన్నారు.

## కంభం చెరువుకు భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు



అగ్ని న్యూస్,కంభం (సెప్టెంబర్ 1): మండలం లోని కంభం చెరువుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. నల్లమల అటవీ ప్రాంతంలో కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు అంతా గొలుసు కట్టు చెరువులు వరద నీరుతో నిండుతూ ఆ నీరంతా కంభం చెరువుకు వచ్చి చేరుతుంది. దీంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువు ఆయకట్టు పై ఆధారపడి జీవిస్తున్న రైతులందరూ ఈసారి పంటలు సాగు చేసేందుకు నీరు పుష్కలంగా ఉందని అధికారులు అన్నారు.

## పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసిన అభిమానులు




అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 1):రాచర్ల మండలం చోళవీడు గ్రామంలో రామాలయం యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి నిమజ్జనం లో భాగంగా తమ అభిమాన నాయకుడు ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,వంగవీటి మోహన రంగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. డీజే తో గ్రామంలో విగ్రహంతో పాటు తమ అభిమాన నాయకులకు పాలాభిషేకం చేస్తూపవన్ కళ్యాణ్ అభిమానులు,జనసేన సైనికులు, గ్రామస్తులు భారీగా పాల్గొని వినాయక చవితి నిమజ్జనం ఘనంగా చేశారు.



## విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించండి

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 1): విశ్రాంత ఉద్యోగుల నెల వారి సమావేశము సోమవారం ఉదయం 10 గంటలకు విశ్రాంత ఉద్యోగుల భవనము నందు ప్రార్థనతో ప్రారంభమైనది. సభకు అధ్యక్షత వహించిన విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు డాక్టర్ ఐ బాల సుబ్బారావు మాట్లాడుతూ ఉద్యోగులకు ఇవ్వవలసిన డిఏలు, పిఆర్సియు వంటి అంశముల మీద ప్రభుత్వం వారు శ్రద్ధ వహించి పెద్ద మనసు చేసుకొని విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బకాయిలను కూడా ఇవ్వవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ సంఘ నాయకులు కూడా ప్రభుత్వం వారికి వారి యొక్క సమస్యలను తెలియ చేయవలసినదిగా రాష్ట్ర నాయకత్వాన్ని కోరారు. ఈ నెల వారి సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల యొక్క ఎముకలకు సంబంధించిన సమస్యల నివారణ కొరకు గుంటూరులో పేరొందిన సాయి భాస్కర్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్ సాంబ శివారెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. వారు ప్రసంగిస్తూ విశ్రాంత ఉద్యోగుల ఎముకల సమస్యలకు సంబంధించిన ఏ సమస్యలకైనా వారి హాస్పిటల్ నందు ఈహెచ్ఎస్ కార్డుతో ఉచితముగా ఆపరేషన్లు, వైద్యము నిర్వహిస్తామని తెలియ జేశారు. రోబోటిక్ సర్జరీస్ కూడా తక్కువ ఖర్చుతో వారి హాస్పిటల్ నందు చేస్తామనే విషయాన్ని కూడా సభాముఖంగా తెలియజేశారు. డాక్టర్ విశ్రాంత ఉద్యోగులలో ఎముకలకు సంబంధించిన వ్యాధులు కల వారిని పరీక్షించి సలహాలు మందులు కూడా రాసివ్వడం జరిగింది. గుంటూరు నుండి ప్రత్యేకంగా వైద్య బృందం వచ్చి ఏ విధమైన కన్సల్టేషన్ ఫీజు లేకుండా విశ్రాంత ఉద్యోగులను పరీక్షించుట,చాలామంది విశ్రాంత ఉద్యోగులకు ఊరటను కలిగించిందన్నారు. గుంటూరు వరకు ప్రయాణించకుండా డాక్టర్లే ఇక్కడికి వచ్చి పరీక్షించి ధైర్యము చెప్పటం వలన విశ్రాంత ఉద్యోగులు హర్షము వ్యక్తం చేశారు. తదుపరి వక్తలు మాట్లాడుతూ పాన్ కార్డ్, ఆధార్ కార్డులను తప్పనిసరిగా లింక్ చేసుకొని పెన్షన్ పొందుటలో ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూసుకోవాలని విశ్రాంత ఉద్యోగులను హెచ్చరించారు. అనంతరం జాతీయ గీత ఆలాపనతో సమావేశము ముగించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## రాచర్లలో నేడు జనసేనాని జన్మదిన వేడుకలు

అగ్నిన్యూస్,రాచర్ల(సెప్టెంబర్1):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా మంగళవారం రాచర్ల బస్టాండ్ సెంటర్లో ఘనంగా జనసేన నాయకులు శంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబు పాల్గొంటారని తెలిపారు. మండల జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎరువుల దుకాణాలలో ఎన్ఫోర్స్మెంట్ టీం సోదాలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం,(సెప్టెంబర్1): పట్టణంలోని ఎరువుల దుకాణాలలో ఎన్ఫోర్స్మెంట్ టీం సోమవారం సోదాలు చేపట్టారు.పట్టణంలోని శ్రీ కామాక్షి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువుల దుకాణంలో మండల ఎన్ఫోర్స్మెంట్ టీం అధికారులు తహసీల్దార్ మంజునాధ్ రెడ్డి, వ్యవసాయాధికారి నీరజ తనిఖీలు నిర్వహించారు. దుకాణంలో యూరియా నిల్వలను తనిఖీ చేయగా,యూరియా నిల్వలు లేనట్లుగా గుర్తించారు.మండల తహసిల్దార్ మంజునాథ రెడ్డి మాట్లాడుతూ ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న ప్రతి డీలర్ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పి ధరలకె ఎరువులను విక్రయించాలని సూచించారు.ముఖ్యంగా యూరియా అధిక ధరలకు విక్రయించినా,లేదా యూరియా కృత్రిమ కొరత సృష్టించిన అటువంటి డీలర్లపై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ ప్రైవేటు డీలర్లు అందరూ వారి వద్ద ఉన్న ఎరువులను తప్పకుండా ఈపిఓఎస్ మిషన్ లో నమోదు చేయాలని సూచించారు.రైతులు ఎవరు కూడా యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.రైతులకు కావలసిన ఎరువులు సంబంధిత గ్రామ రైతు సేవాకేంద్రలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గణిత ఉపాధ్యాయుడు కాళంరాజు వేణుగోపాల్ రచనలకు గిడుగు జాతీయ పురస్కారం



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్1): తెలుగు వ్యావహారిక బాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి, తెలుగు భాష దినోత్సవ వేడుకల సందర్బంగా తెలంగాణా రాష్ట్ర బాషా సాంస్కృతిక సౌజన్యంతో గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్, శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖుల సమక్షంలో జరిగిన గిడుగు జాతీయ పురస్కారాల కార్యక్రమంలో మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కాళంరాజు. వేణుగోపాల్ రచించిన బాలల సవ్వడి, బొండు మల్లెలు పుస్తకాలకు గిడుగు జాతీయ పురస్కారం పొందారు. పైదరాబాద్ రవీంద్ర భారతి నందు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎన్టీఆర్ లిటరేచర్ అండ్ గ్లోబల్ నెట్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు జనార్దన్, అధ్యక్షత వహించిన గిడుగు ఫౌండేషన్ అధ్యక్షురాలు శాంతి క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి బిక్కి కృష్ణ చేతుల మీదుగా గిడుగు జాతీయ పురష్కారం అందుకోవడం జరిగింది.తెలుగు భాష పట్ల విశేషమైన మమకారంతో మేఘమాల సాహితీ కళావేదిక ద్వారా బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించి,వారికి వివిధ సందర్భాలలో అనేక రకాల పోటీలు నిర్వహించి వారిలో ద్విగుణీకృతమయిన ప్రతిభా పాటవాలను వెలికితీస్తూ వారిచే కథలు, కవితలు,బాలగేయాలు వ్రాయించి ఉత్తమమైన వాటికి బహుమతులు అందజేసి, వాటిని సంకలనంగా ఏరికూర్చి దాదాపు అరవై వేల రూపాయలతో బాలల సవ్వడి అనే సంకలనాన్ని వెలువరించడమే కాకుండా మార్కాపురం ఆకాశవాణి రేడియో స్టేషన్ నందు వారిచే వివిధ సందర్భాలలో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా వారు రాసిన కథలు,కవితలు,బాలగేయాలను శ్రోతలకు వినిపించేటట్లు చేసి వారిలో తెలుగు భాష పట్ల ఆసక్తి, అభినివేశం కలిగించేటట్లు చేయడం, అంతేకాక వారు స్వయంగా రచించిన బాలగేయాలను బొండు మల్లెలు అనే శీర్షికన పుస్తకంగా వెలువరించడం పాఠశాలలో నిర్వహించే మండల, డివిజన్, జిల్లా స్థాయి పోటీల నందు ఆ పుస్తకాలను వారికి బహుమతిగా అందజేసి విద్యార్థులలో పుస్తక పఠనాన్ని, తెలుగు భాష పట్ల ఆసక్తిని కలుగజేసి సాహిత్య సేవ చేయడం ద్వారా గిడుగు సాహిత్య పురష్కారానికి ఎంపిక చేసినట్లు భావిస్తున్నామని గిడుగు సాహితీ వేదిక జాతీయ అధ్యక్షురాలు శాంతి కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్ర శేఖర్ రెడ్డి వృత్తి రీత్యా గణిత ఉపాధ్యాయుడైనా ప్రవృత్తిరీత్యా సాహితీ సేద్యం చేస్తూ... సమకాలీన అంశాలపై కవితలు,కథలు, బాల గేయాలు, పాటలు, వ్రాస్తూ సమాజాన్ని , విద్యార్థులను జాగృతం చేస్తూ, ఇటు చేస్తున్న వృత్తి కి ,అటు ఇష్టమయిన ప్రవృత్తి కి న్యాయం చేస్తున్న కవి రచయిత, ఉపాధ్యాయుడు వేణుగోపాల్ అని వారి ఆధ్వర్యంలో విద్యార్థులు రచించిన బాలల సవ్వడి మా పాఠశాలలో నా చేతుల మీదుగా ఆవిష్కరణ జరగడం గొప్ప అనుభూతి అని, వీరు ఇలాగే రెండు రంగాలలో చక్కగా రాణించి పాఠశాలకు పేరు తీసుకు రావడమే కాకుండా, తను చక్కటి పేరు ప్రఖ్యాతులు సాధించి తద్వారా భవిష్యత్తులో మరిన్ని అవార్డులు, రివార్డులు సాధించాలని ఈ సందర్బంగా వారు అభిలషించారు. ఈ సందర్భంగా పాఠశాల గణిత ఉపాధ్యాయులు నాగేశ్వర్ రావు, ఆంజనేయులు, వినోద్ కుమార్, సుబ్బారెడ్డి, భారతి, ఉమాదేవి, సునీత,తెలుగు ఉపాధ్యాయులు వీరారెడ్డి, రమేష్, రంగనాథ్ లు ఇతర ఉపాధ్యాయులు అవార్డ్ సాధించిన వేణుగోపాల్ ని అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కె.పి కొండారెడ్డి



అగ్నిన్యూస్,మార్కాపురం(సెప్టెంబర్1): మండలంలోని పెద్దనాగులవరం గ్రామంలో తురక బాలసౌరి కుమారుడి వివాహానికి సీనియర్ రాజకీయ నాయకులు మార్కాపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెద్దాయన కె.పి కొండారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# సంక్షోభంలోనూ ప్రజలకు సంక్షేమం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే




అగ్నిన్యూస్,గిద్దలూరు(సెప్టెంబర్1):సంక్షోభం లోనూ ప్రజలకు, సంక్షేమాన్ని అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజారు, 17, 18 వార్డులలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి  ఇంటింటికీ తిరిగి, లబ్దిదారులకు పింఛన్లు అందించారు. గత 5 ఏళ్లు జగన్ మోహన్ రెడ్డి పెన్షనర్లను దారుణంగా మోసం చేశారని,వెయ్యి రూపాయలు పెంచేందుకు జగన్ రెడ్డికి నాలుగేళ్లు పట్టిందని, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో వెయ్యి పెంచిన ఘనత చంద్రబాబుదేనని, ప్రతి నెల 1వ తేదీనే  వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ. 15 వేలు పంపిణీ చేస్తూ దేశంలోనే అత్యధికంగా సామాజిక పెన్షన్లు అందిస్తున్న అతి పెద్ద సంక్షేమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్  నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య,  మున్సిపల్ కమిషనర్  ఈవి రమణ బాబు, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7 న ఆలయాలు మూసివేత



అగ్నిన్యూస్,త్రిపురాంతకం(సెప్టెంబర్1): సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారము త్రిపురాంతకం లోని ఉభయ దేవాలయాల ద్వారాలను మూసి వేయబడుననీ కార్యనిర్వాహణాధికారి డి అనిల్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమత్ బాలా త్రిపుర సుందరీ దేవి, త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయాలు (ఆరోజున) సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారము భాద్రపద శుద్ధ పౌర్ణమి రోజున రాత్రి 09-56ని లకు చంద్రగ్రహణం ఉన్నది కావున ఆదివారం మధ్యాహ్నం 12-00 గంటల నుండి ఉభయ దేవాలయాల దర్శనం నిలిపి వేయబడుతుందనీ తెలిపారు.తదుపరి మరుసటి రోజు 8వ తేదీన సోమవారం ఉదయం 6 గంటల నుండి ఉభయ దేవాలయాలకు సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనము కల్పించబడుతుందన్నారు.కావున భక్తులందరూ గమనించగలరని కార్యనిర్వాహణాధికారి డి అనిల్ కుమార్ కోరారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి వసంతమ్మ




అగ్నిన్యూస్,పొదిలి(సెప్టెంబర్1): శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి వసంత లక్ష్మి పొదిలి మండలంలోని 10 మంది గతంలో అనారోగ్యంతో హాస్పిటల్ లో జాయిన్ అయ్యి  ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి సీఎం సహాయనిది చెక్కులు అందించారు. చెక్కులు అందుకున్న వారిలో పొదిలి మండలం గొల్లపల్లికి చెందిన మారం వెంకట నాగ అమరేంద్ర రెడ్డి  5,00,000 రూపాయలు, కుంచేపల్లికి చెందిన పేరం చిన్న పాపిరెడ్డి  68,195 రూపాయలు, బాదం వెంకట మానసకు 27,841 రూపాయలు, గోగినేని వారి పాలెంకి చెందినా నలమోలు రత్తమ్మ  45,000 రూపాయలు,ఉప్పలపాడుకి చెందిన గుంటూరు వెంకటేశ్వర్లు  68,841 రూపాయలు,ఏలూరుకు చెందిన బల్లిపల్లి ఏడుకొండలు కు 32,000 రూపాయలు, ధర్నాసి ముసలయ్య 19,000 రూపాయలు, మల్లవరం కు చెందిన సూరెడ్డి ఆంజనేయులు కు 20,000 రూపాయలు, ఆవులపల్లికి చెందిన ఎనిమిరెడ్డి అఖిలకి 28,810 రూపాయలు, ఉప్పలపాడు కు చెందిన కొనతం సుబ్బులు 52,000 రూపాయలు, మొత్తం 8,61,687 రూపాయల చెక్కులు అందజేశారు.

# ఎస్సై సాంబశివరావు ను మర్యాద పూర్వకంగా కలిసిన జనసేన నాయకులు




అగ్నిన్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్1): పెద్దారవీడు ఎస్సై సాంబశివరావు ను మండల జనసేన పార్టీ మండల నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సై ని కలిసిన వారిలో పాత కోటి సుబ్బారావు  జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి, భీమి శెట్టి వెంకటేశ్వర్లు జిల్లా అధికార ప్రతినిధి ,  కె. చిన్న పాల్ జిల్లా జాయింట్ సెక్రటరీ, అలిశెట్టి  రామాంజినేయులు, పెద్దారవీడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు, పెద్దారవీడు మండల సీనియర్ నాయకులు  కంచెర్ల రామాంజినేయులు గౌడ్, సీనియర్ నాయకులు,నరాల నాగార్జున,యేరువా మల్లికార్జున రెడ్డి,రాగోర్ల బాలరాజు రమణ రెడ్డి,దండెబోయిన రామ కృష్ణ,మకాం సందీప్ మండల పార్టీ ఉప అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేసారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy




# వైయస్సార్ వర్ధంతి కార్యక్రమం విజయవంతం చేయండి

అగ్నిన్యూస్,రాచర్ల(సెప్టెంబర్1): మహానేత, అపర భగీరథుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతి రాచర్ల మండల స్థాయి కార్యక్రమం, రాచర్ల బస్టాండ్  సెంటర్ లోని వైయస్సార్ విగ్రహం వద్ద మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందనీ స్టేట్ రైతు విభాగం జాయింట్ సెక్రటరీ, రాచర్ల మండల వైసిపి అధ్యక్షులు సి.ఆర్.ఐ మురళి తెలిపారు. కావున రాచర్ల మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఈకార్యక్రమమును విజయవంతం చేయాలనిఆయన కోరారు.

# నారాయణస్వామి హుండీ ఆదాయం రు. 11,42,810






అగ్ని న్యూస్, కనిగిరి (సెప్టెంబర్ 1):  ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి హుండీ ఆదాయం 11,42, 810 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సింగరాజు నరసింహబాబు తెలిపారు. ఈ హుండీ ఆదాయము జూన్ 2వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు అనగా రెండు నెలల 29 రోజుల గాను ఈ ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం భైరవేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వంశీకృష్ణ ఆధ్వర్యంలో అలాగే ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ సమక్షంలో హుండీ లెక్కింపు జరిగినట్లు వారు తెలిపారు. మెయిన్ హుండీ ద్వారా 10,82 ,065 అన్నదానము హుండీ ద్వారా  60, 745లు మొత్తం 11,42, 810 వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి

# వక్కలగడ్డ మల్లికార్జున జన్మదిన వేడుకల దృశ్యాలు.....
















Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)